# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 07 సెప్టెంబర్2024 Digital Edition


## టీపీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. టీపీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ను కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసింది. ఈ మేరకు ఆయన పేరును ఏఐసీసీ అధికారికంగా వెల్లడించింది. బీసీ వర్గానికి చెందిన నేతకే పీసీసీ పగ్గాలు అప్పగించింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక, ప్రస్తుతం మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా, ఎమ్మెల్సీగా ఉన్నారు. 2023లో పీసీసీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా పని చేశారు.కాగా, తెలంగాణకు కొత్త పీసీసీ అధ్యక్షుడిని నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ నెలల సమయం తీసుకుంది. ఆగస్టు 23న పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై సుదీర్ఘంగా చర్చించిన హై కమాండ్ పెద్దలు. విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్. కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాలలో మహేష్ కుమార్ గౌడ్కు పట్టుంది. దక్షిణ తెలంగాణ నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండడంతో ప్రాంతీయ సమీకరణాల దృష్ట్యా ఉత్తర తెలంగాణ నుంచి పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ను హైకమాండ్ ఎంపిక చేసింది.ఓసీ సామాజిక వర్గం నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క, బీసీ సామాజిక వర్గం నుంచి పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ను ఎంపిక చేశారు. కుల సమీకరణలను దృష్టిలో ఉంచుకొని అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. కాంగ్రెస్ హై కమాండ్ పెద్దలతో మహేష్ కుమార్ గౌడ్ క్రియాశీల సంబంధాలు కలిగి ఉన్నారు. అంతకుముందు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆ పదవి ఖాళీ అయ్యింది. ఆ స్థానంలో మమేష్ కుమార్ గౌడ్ను ఎంపిక చేశారు. ఇక, రేవంత్కు అత్యంత సన్నిహితుడైన మహేశ్ కుమార్ గౌడ్ను పీసీసీ పీఠం వరించడం విశేషం.

## ఏపీ, తెలంగాణకు కేంద్రం రూ.3,300 కోట్లు విడుదల

**ప్రజా గొంతుక డెస్క్**



భారీ వర్షాలు, వరదల కారణంగా అతలాకుతలమైన తెలుగురాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సాయం ప్రకటించింది. ఏపీ, తెలంగాణకు రూ. 3,300 కోట్లు విడుదల చేసింది. తక్షణ సహాయక చర్యల కోసం ఈ నిధులు విడుదల చేసినట్టు ప్రకటించింది. ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్తో పాటు, కేంద్ర బృందం తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించింది.

## వెంకటేశ్, రానా హీరోల విరాళం...

**ప్రజా గొంతుక డెస్క్**



భారీగా కురిసిన వర్షాలు, పోటెత్తిన వరదల వల్ల తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలు నీటమునిగాయి. ఎంతోమంది అమాయక జనాలు నిరాశ్రయులయ్యారు. నిత్యావసరాల కోసం అలమటిస్తున్నారు. వీరిని ఆదుకోవడానికి సినీతారలు మేముసైతం అంటూ ముందుకు వచ్చారు. ఇప్పటికే చిరంజీవి, రామ్ చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్, నాగార్జున, అలీ, సాయిధరమ్తేజ్.. ఇలా ఎంతోమంది విరాళాలు ప్రకటించారు.తాజాగా దగ్గుబాటి వెంకటేశ్, రానా.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షల చొప్పున విరాళం అందించారు. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కలిపి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన దగ్గుబాటి హీరోలను మెచ్చుకుంటున్నారు. కష్టకాలంలో ప్రశంసిస్తున్నారు.

### 'మైత్రీ మూవీ మేకర్స్' విరాళాలు

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు నష్టపోయిన బాధితుల కోసం టాలీవుడ్ నుంచి విరాళాలు అందుతూనే ఉన్నాయి. ఇప్పటికే చాలామంది నటీనటులతో పాటు నిర్మాతలు కూడా వరద బాధితులకు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో తాజాగా 'మైత్రీ మూవీ మేకర్స్' అధినేతలు రెండు రాష్ట్రాలకు రూ. 50 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ విషయాన్ని తమ సోషల్మీడియా ద్వారా ప్రకటించారు.భారీ వర్షాల వల్ల రెండు రాష్ట్రాల్లోని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందడంలేదని చాలాచోట్లు బాధితులకు సాయం వాపోతున్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు మైత్రీ మూవీ మేకర్స్ విరాళం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల సహాయ నిధులకు చెరో రూ. 25 లక్షలు ప్రకటించింది.ఇలాంటి పరిస్థితుల నుంచి తెలుగు రాష్ట్రాల ప్రజలు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని మైత్రీ మూవీస్ అధినేతలు నిర్మాత నవీన్ యెర్నేని, రవిశంకర్ తెలిపారు. చిత్ర పరిశ్రమ నుంచి మొదటగా జూనియర్ ఎన్టీఆర్ రూ.1 కోటి విరాళం ప్రకటించిన తర్వాత చాలామంది స్టార్ హీరోలు తమ వంతుగా సాయం చేసేందుకు ముందుకొచ్చారు.

## తెలంగాణకూ సాయం అందించండి

**కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం**



**ప్రజా గొంతుక డెస్క్**

వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా సీఎం, అధికారులు వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. రోడ్లు, ఇండ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు. మహబూబాబాద్ జిల్లాలో దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పరిస్థితిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడున్న మార్గదర్శకాలను సడలించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక మరమ్మతులకు తక్షణ సాయం అందించాలని సీఎం కోరారు. శాశ్వత పునరుద్ధరణ పనులకూ తగినన్ని నిధులు కేటాయించాలన్నారు. ఆంధ్రప్రదేశ్కు ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ సాయం అందించాలని సీఎం కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలన్నారు. విపత్తుల సమయంలో ప్రజలకు సాయమందించే విషయంలో పార్టీలు, రాజకీయాలు ఉండవని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ స్పష్టం చేశారు.

## జిట్టా కు పలువురు ప్రముఖులు సంతాపం

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి(52) అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జిట్టా హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. శుక్రవారం( సెప్టెంబర్6) ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించింది. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.తెలంగాణ ఉద్యమంలో జిట్టా కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షునిగా చురుగ్గా పనిచేశారు. 2009లో భువనగిరి అసెంబ్లీ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ ఓటమి పాలయ్యారు.తెలంగాణ ఉద్యమంలో జిట్టా కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షునిగా చురుగ్గా పనిచేశారు. 2009లో భువనగిరి అసెంబ్లీ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.అనంతరం యువతెలంగాణ పార్టీని స్థాపించి తర్వాత దానిని బీజేపీలో విలీనం చేశారు. అనంతర పరిణామాల్లో 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తిరిగి సొంతగూడు బీఆర్ఎస్కు చేరారు.ఒక దశలో జిట్టాకు ఇటీవలి లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి భువనగిరి ఎంపీ సీటు ఇస్తారన్న ప్రచారం జరిగింది. జిట్టా మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రెజ్లర్లు వినేష్ ఫొగట్

**ప్రజా గొంతుక డెస్క్**



ఒలంపిక్ రెజ్లర్లు వినేష్ ఫోగట్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొద్దిసేపటికే భారత రైల్వేపై ఆ పార్టీ సంచలన ఆరోపణ చేసింది. ఈనెల 4న న్యూఢిల్లీలో రాహుల్ గాంధీని ఫోగట్ కలిసిన అనంతరం ఆమెకు ఇండియన్ రైల్వే షోకాజ్ నోటీసు పంపినట్టు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఆమె చేసిన నేరమల్లా రాహుల్ గాంధీని కలుసుకోవడమేనని చెప్పారు. రైల్వేలు రాజకీయాలు చేయరాదని, వినేశ్ ఫోగట్ను రిలీవ్ చేసేందుకు ఫార్మాలిటీస్ పూర్తి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి ముందే వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా తమ రాజీనామా పత్రాలను సంబంధిత రైల్వే అధికారులకు అందజేశారు. ఈ విషయాన్ని ఫోగట్ శుక్రవారంనాడు ఒక ట్వీట్లో తెలియజేశారు. దేశానికి సేవలందించే అవకాశం ఇచ్చిన రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరడం గర్వంగా ఉందని వినేశ్ ఫోగట్ మీడియా సమావేశంలో తెలిపారు. రెజ్లింగ్ జర్నీలో తనను ప్రోత్సహించిన దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. "కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు చెప్పదలచాను. మమ్మల్ని (రెజ్లర్లు) రోడ్లపైకి లాగినప్పుడు బీజేపీ మినహా అన్ని పార్టీలు మాతో ఉన్నాయి. వారు మా బాధను, కన్నీళ్లను అర్థం చేసుకున్నారు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న కాంగ్రెస్ వంటి పార్టీలో చేరడం గర్వంగా భావిస్తున్నాను. రోడ్లపై నుంచి పార్లమెంటు వరకూ పోరాటానికి కాంగ్రెస్ పార్టీకి సిద్ధంగా ఉంది" అని అన్నారు.

# అనాథ చిన్నారుల కోసం ఉన్నత చదువు కోసం ఆర్థిక సహాయం.

అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 6 :



హైద్రాబాద్ కి చెందిన అమ్మ నాన్న చిన్నారుల ఆశ్రమానికి , విద్యార్థుల ఉన్నత విద్య కోసం తమవంతు సహాయమ్ అందించి ఆదుకోవాలని ట్రస్ట్ సభ్యులు కోరిన వెంటనే చిన్నారుల ఉన్నత విద్యా కోసం తన వంతు సహాయంగా పదహారు వేల రూపాయల సహాయం చేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త .కోరిన వెంటనే అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపిన ట్రస్ట్ సభ్యులు . ఈ కార్యక్రములో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ , దావూద్ , ఈసరపు రాజు గౌడ్ , మల్లేష్, గౌరీ శంకర్ , ప్రభు లింగం గౌడ్ , లస్కారి ఆంజనేయులు , నాగభూషణం కాంగ్రెస్ మండల యువజన నాయకులు మహేష్, కార్యకర్తలు మరియు పివిన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి//షేక్ షాకీర్// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో పురపాలక సంఘం హాలియ కార్యాలయ ఆవరణలో ఉచిత మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ యం రామదుర్గా రెడ్డి,వైస్ చైర్ పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, 12వ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాపల సైదులు ,మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి,పుర ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ మాసంలో భాగంగా ఫ్రైడే డ్రైడే.

శివంపేట.ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 6:



మెదక్ జిల్లా.శివ్వంపేట సెక్టార్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి తండాలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తండాలోని ప్రతి ఇంటి వద్ద పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం జరిగింది. దీంతోపాటు గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే బాలాంమృతంతో తయారు చేసుకునే పోషకాహారాన్ని తల్లులకు చేసి చూపించడం జరిగింది. పుట్టిన బిడ్డ ఆరు నెలలు నిండిన తర్వాత పౌష్టికాహారం అందించేందుకు బాలంమృతము తప్పనిసరిగా తినిపించాలని సూచించారు. బాలాంమృతంలో బిడ్డకు కావాల్సిన పోషకాలు ఉంటాయని, తప్పని సరిగా వినియోగించు కోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్, ఆశ పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఆకస్మిక సందర్శన

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ..
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ కార్యాలయాల్లో ప్రజలు తమ అవసరాల దృష్ట్యా వెళ్ళినపుడు కార్యాలయాల్లో అధికారులు ఎవరు అందుబాటులో ఉండకుండా, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని పలువురు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురావడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రెండు జంట సర్కిళ్ల కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే విచ్చేసిన సమయంలో ఉదయం 11:00 గం.లు అయినప్పటికీ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గాజులరామారం డిసి మల్లారెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అదే విధంగా కార్యాలయానికి విచ్చేసిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ...రెండు జంట సర్కిల్ కార్యాలయాల్లో అధికారులు ఎవరూ ఉండడం లేదని, ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు నా దృష్టికి తీసుకొచ్చారని,ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పక్కన పెట్టేస్తున్నారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కొరకు రోజుకు 18 గంటలు పనిచేస్తే, ఇక్కడి అధికారులు మాత్రం నిద్రపోతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో పలువురు అధికారులు ఇంకా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు.మున్సిపల్ కార్యాలయమే చెత్త కుప్పగా మారింది. తమ ఇల్లు చక్కదిద్దుకోనోళ్ళు ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తారు.ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 6:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన శ్రీ వేణుగోపాల స్వామి గోశాల నిర్వాహకులు,ఎల్ఐసి ఏజెంట్ శ్రీ చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో దొంతి గ్రామములో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం రోజున మట్టి వినాయకులను పర్యావరణ పరిరక్షణ దృష్ట పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను తొందరగా పూర్తి చేయండి

ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివిధ డివిజన్లలో చేపడుతున్న రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో చేపడుతున్న రోడ్ల పనులతో పాటు భారీ వర్షాలతో కొట్టుకుపోయిన రోడ్డులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ షాప్ ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ పరిధిలోని సంజయ్ గాంధీ వాసులు ప్రేమ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న పి%డ%ఆర్ కమ్యూనికేషన్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో శుక్రవారం ముఖ్య అతిధిగా పాల్గొని వారి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పాల వెంకటేష్ , అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సత్యనారాయణ, గుండు విజయ్, శ్రీనివాస్ రావు, రజాక్, అజయ్, గఫ్ఫార్, ఖలీమ్, రహీమ్, అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## జిట్ట బాలకృష్ణారెడ్డికి.నివాళి అర్పించిన ఉద్యమకారుల ఫోరం

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 5
ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి అయినా. కీర్తిశేషులు జిట్టా బాలకృష్ణారెడ్డి అంతిమయాత్రలో పాల్గొని నివాళి అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. సీనియర్ నాయకులు శీలం స్వామి. వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు.మంటి రమేష్ . గంధ మల్లమ్మ మల్లమ్మ. చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ .బాబు. తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న భూపతిపూర్ యువత

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



భూపతిపూర్ గ్రామ యువకులు జక్కుల సాగర్. స్వామి. నలువల రాము ఒడ్డెలింగాపూర్ నుండి భూపతిపూర్ మార్గ మధ్య లో కిష్టంపేట కు చెందిన వ్యక్తి బైక్ మీద క్రింద పడి పోవడంతో అటుగావెళు న్న యువకులు 108 అంబులెన్సు కు సమాచారం అందించి అంబులెన్సు లో ఎక్కియడం జరిగింది...అలాగే వారి బంధువులకు సమాచారం చేరవేసి ఒక్క నుండి ప్రాణన్ని కాపాడడం జరిగింది వారికీ కుటుంబసభ్యులు ధన్యవాదలు తెలిపారు.ఆపదలో ఉన్న వ్యక్తి కీ సహాయం చేయడం ప్రతి యొక్క పౌరూడి బాధ్యత అని అన్నారు.

## "విద్యా రంగంలో విశేష కృషి"

"ఉత్తమ ఉపాధ్యాయునిగా, మండల అధికారిగా జుంకీలాల్ బానోత్"
"అభినందనలు తెలిపిన పిఆర్టియు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి"
భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:



జిల్లాలో పాఠశాల విద్య శాఖలో వృత్తిపట్ల అంకిత భావంతో విశేష కృషి చేసిన బానోతు జుంకీలాల్ ఉత్తమ ఎంఈఓ అవార్డు సొంతం చేసుకున్నారు పనే ప్రత్యక్ష దైవంగా భావించే తను జిల్లాలో నిరుపేద పిల్లలకు చదువును చెంత చేర్చాలన్న పట్టుదలతో విశేష కృషి చేసినందుకు జిల్లా విద్యాశాఖ ఘనంగా సత్కరించి అవార్డును ప్రధానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యను పటిష్టపరిచి నాణ్యమైన విద్యను అందించే దిశగా కృషి చేయడం అభినందనీయమని భద్రాద్రి కొత్తగూడెం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు (డివి), ప్రధాన కార్యదర్శి రవి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ప్రియ శిష్యుడి జన్మదిన వేడుకలు



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి //షేక్ షాకీర్
నల్లగొండ జిల్లా:

ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి క్యాంప్ ఆఫీస్ నందునాగార్జునసాగర్ నియోజకవర్గం.అనుముల మండలం,పేరూరు గ్రామ వాస్తవ్యులు...యం.సి.కె.ఆర్ ప్రియ శిష్యుడు,షరీఫ్ జన్మదిన వేడుకలునల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి సమక్షంలో ఘనంగా జరిగాయి.ఎమ్మెల్సీ ,షరీఫ్ జన్మదిన వేడుకల సందర్భంగా బర్త్డే కేకును కట్ చేసి,శాలువాతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం షరీఫ్ ఎమ్మెల్సీ ఆశీస్సులను పొందారు.

## రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిను-చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ని హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్రంలో త్వరగా అమలు అయ్యే విధంగా తమ వంతు పాత్ర పోషించి మాదిగ, మాదిగ ఉపకుల, విద్యార్థులకు న్యాయం చేయాలని దానిపై ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారితో అసెంబ్లీలో ప్రకటించిన విధంగానే ప్రస్తుతం ఇచ్చినటువంటి నోటిఫికేషన్ లో కూడా వర్గీకరణ అమలయలా కృషి చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది దీనిపై సానుకూలంగా స్పందించారు.

## జాతీయ గురు బ్రహ్మ అవార్డు అందుకున్న అక్షర స్కూల్ ప్రిన్సిపల్

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 6



:మహబూబ్ నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండల పరిధిలోని అక్షర గ్రామర్ స్కూల్ లో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్న పాలమూర్ రాజేందర్ రెడ్డికి జాతీయ గురు బ్రహ్మ అవార్డు వరించింది. ఈ అవార్డును తెలంగాణ సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి , ఫౌండేషన్ సభ్యులు మరియు తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ పాలమూర్ రాజేందర్ రెడ్డి గారిని సన్మానించి, జాతీయ గురు బ్రహ్మ అవార్డుకు ఎంపికయినట్లు ధృవపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తదితరులు పాల్గొని, అభినందించారు.

## జడ్.పి.హెచ్..ఎస్ కొరటికల్ లో విద్యార్థుల చే మట్టి గణపతి ల తయారీ



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూర్ మండల పరిధిలో కొరటికల్ గ్రామంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కై విద్యార్థులు మట్టి వినాయకులను తయారీ చేశారు . ప్రతి ఒక్కరు మట్టి వినాయకుల కే పూజించాలి. మట్టి వినాయకులను నీటి లో నిమజ్జనం చేయాలని కోరారు. మా గ్రామంలో ప్రజలకు అవగాహన చేస్తామని అన్నారు ఈ తయారీలో చరణ్,మనోజ్ , శివ ,మత్స్యగిరి,భానుతేజ , మల్లికార్జున్ లు , సాయితేజ లు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకుడికి సేవా రత్న అవార్డు

లింగం రామకృష్ణ కు సామాజిక సేవా రత్నా అవార్డు రావడం అభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



వైద్య రంగంతో పాటు పలు సామాజిక సేవా రంగాల్లో మంచి ప్రతిభ కనబరిచిన రేపాల ప్రాథమిక ఆరోగ్య హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ కు సామాజిక సేవా రత్నా అవార్డు రావడం అభినందనీయంవృత్తి పరమైన సేవలు కరోనా, టిబి, డెంగ్యు, పోలియో, ఫైలేరియా, లెప్రసి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పిస్తూ నివారణ కోసం బాధ్యతగా నిబద్ధతతో ఉత్తమ సేవలు అందిస్తు మండల ,జిల్లా అధికారుల మన్ననలు పొందుతున్నారు. సామాజికంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జూన్ నెల నుండి నిర్విరామంగా డెంగ్యూ మలేరియా జ్వరాల పై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.జిల్లా అధికారులు ఆరోగ్య కేంద్రం పరిసర గ్రామాలకు డెంగ్యూ ,సీజనల్ వ్యాధుల నివారణ కోసం నోడల్ ఆఫీసర్ గా నియమించారు. పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామ మండల స్థాయి అధికారులు వైద్య సిబ్బంది తో సమన్వయపరుస్తూ ముందుకు వెళ్తున్నారు.ముఖ్యంగా గతం లో ముగ్గురు వ్యక్తులకు వేరు వేరు స్థలాల్లో ప్రమాదం జరిగినప్పుడు సి పి ఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేసి పునరుజ్జీవనం కల్పించారు.ముగ్గురికి పునర్జన్మను ఇవ్వడం నా వృత్తి బాధ్యతగా భావించాడు.లింగం రామకృష్ణ సేవలను గుర్తించి ఆలూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ హైద్రాబాద్ వారుగురువారం రాత్రి కళా భారతి ఆడిటోరియం హైదరాబాద్ నగరంలోసామాజిక సేవాపరులు, విద్యా వేత్తలు డాక్టర్ చింతలపూడి త్రినాధరావు, డాక్టర్: ఎన్ ఇందిర, డా: గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సామాజికసేవారత్న-2024ఉత్తమ సేవా పురస్కారాన్ని లింగం రామకృష్ణ కు అంద జేశారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ వృత్తి పరంగా సామాజికంగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఎంతో తృప్తి నిచ్చింది. కరోనా వ్యాధి గ్రస్తులకు మా యొక్క ప్రాణాలను పణంగా పెట్టి వేలమంది ప్రజలకు నూతన జీవితాలను ఇచ్చారు. ప్రతి కార్యక్రమాలను వైద్యాధికారి, తోటి సహోద్యోగుల సహకారంతో విజయవంతం చేస్తున్నాము అని తెలిపారు. అవార్డు తీసుకోవడం పట్ల నాకు మరింత బాధ్యత పెరిగింది అన్నారు.మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ,గ్రామ ప్రజలు,మిత్రులు అభినందించారు.

## ఆదర్శ పాఠశాలలో ముగిసిన ఎస్జీపి-68 క్రీడలు

ప్రజా గొంతుక సెప్టెంబర్ 6 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్జీపి-68 క్రీడలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై కే.సతీష్,సి.ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి హాజరయ్యారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని, అలాగే సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడల్లో ప్రతిభ చూపాలన్నారు.ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు.అనంతరం వివిధ క్రీడల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు సిఎస్ ఫౌండేషన్ ఛైర్మెన్ గోలి గిరి,ఎస్సై సతీష్ లు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు శ్రీను నాయక్ స్వామి శేషు నీలావతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డి కి నివాళులు అర్పించిన శ్రీ మంద కృష్ణ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన నాయకుడు తెలంగాణ ఉద్యమాన్ని భుజాల ఎత్తుకున్న నలుగురైదుగురు నాయకులలో కీలకమైన వ్యక్తిగా ఉన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతి ప్రజలకు తీరనిలోటని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు . తీవ్ర అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మృతి చెందిన జిట్టా బాలకృష్ణ రెడ్డి భౌతిక దేహానికి భువనగిరి పట్టణం లో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని వెచ్చించి ఉద్యమాన్ని ముందుకు నడిపించాడు. ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలోనే యువజన జేఏసీ చైర్మన్ గా యువతి, యువకులను పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో అతి కీలకమైన పాత్ర పోషించడం జరిగింది. అలాగే సామాజిక న్యాయం పట్ల పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండి ఎమ్మార్పీఎస్ తీసుకున్న సామాజిక తెలంగాణ ఉద్యమానికి మద్దతును ఇవ్వడం జరిగింది.తెలంగాణ ఉద్యమానికి ముందు తెలంగాణ ఉద్యమం తర్వాత తెలంగాణ పేరుతో ఉన్న నాయకులందరూ ఆస్తులు, అంతస్తులు పెంచుకుంటూపోతే తెలంగాణ కోసం ఆస్తులు కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన ఏకైక వ్యక్తి జిట్టా బాలకృష్ణ రెడ్డి అని అన్నారు జిట్టా బాలకృష్ణ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.వారి ఆకస్మిక మరణం ప్రజలకు తీరని లోటును మిగులుస్తుందని అన్నారు.జిట్టా బాలకృష్ణారెడ్డికి ఎమ్మార్పీఎస్ తరఫున నివాళులు తెలియజేశారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ,జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియాస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ,పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం,యం యస్ పీ జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ,సీనియర్ నాయకులు సిరిపంగి సుభాష్ మాదిగ,సోమారాపు శంకర్ మాదిగ, వంగూరి స్వామి మాదిగ, యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్ మాదిగ, మద్దూరి నర్సింగ్ రావ్ మాదిగ, మాస్కు నర్సింహ్మా మాదిగ,ముత్యాల లింగ స్వామి మాదిగ,అజ్మీరా గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసిన.. కర్ణాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన జక్కల సత్తయ్య చిన్న కుమార్తె జక్కల అనిత ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది.వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఇట్టి విషయం తెలిసి బొల్లారం గ్రామ వాస్తవ్యులు,%ఎఖ=% కన్స్ట్రక్షన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెల్లపూరి కర్ణాకర్ రావు మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్ తో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అనిత చిత్రపటానికి నివాళి అర్పించి,10,000/- రూ..ఆర్థిక సహాయం అందజేసి మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ షేక్ సైదిమియా, మాజీ ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, కాంగ్రెస్ మండల నాయకులు వెల్లపూరి రాంబాబు రావు, ఉట్లపల్లి మాజీ సర్పంచ్ షేక్ మదార్ష,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నకిరబోయిన సతీష్,మండలి లింగయ్య,తరి శివ,కుప్ప మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మువ్వా జన్మదిన వేడుక



ప్రజా గొంతుక సెప్టెంబర్ 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం లో అశ్వరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు గారి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి శుభాకాంక్షల తో ఆయన అభిమానులు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం లో గ గల అమ్మ సేవ సదనం వృధాశ్రమం లో వారి మధ్య కేక్ కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమం లో అయన అభిమానులు సురభి రాజేష్,గుంట్రూ సాయి,తెల్లగొర్ల నాగేంద్ర నిర్వాహకులు అనసూయ పాల్గొన్నారు.

# ఆభాది జమ్మికుంటలో వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అర్బన్ ఏరియా ఆభాది జమ్మికుంట హనుమాన్ పల్లి 10 వ వార్డులో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరం లో 56 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగినది. ముగ్గురు జ్వరం ఉన్న వారిని గుర్తించి వారికి ఆర్ డీ టి కిట్స్ ద్వారా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా జమ్మికుంట -2 సబ్ సెంటర్ ఏరియా లోని గణేష్ నగర్ లో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 61 మంది కి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. 4గురు జ్వర పీడితులకు రక్త పూతల నమూనాలను తీసి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. అదేవిధంగా కొత్తపల్లి జీపి ఏరియా లో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరం లో 45 మందికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగినది అని డాక్టర్ తెలిపినారు. అదేవిధంగా జమ్మికుంట -1 మెదరివాడ అంగన్వాడీ కేంద్రం లో డాక్టర్ చందన ఆధ్వర్యంలో మరియు నగురం గ్రామములోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభలు మరియు పోషణ మహా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. ఈ సభలలో గర్భవతుల, పాలిచ్చే తల్లుల మరియు చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ గురించి వివరించి చెప్పడం జరిగినది. పోషకహారం, రక్త హీనత గురించి, సీజనల్ వ్యాధుల గురించి, వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి క్లుప్తంగా న గురం అంగన్వాడీ కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వివరించి చెప్పినారు. అన్ని గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి, నీటీ నిల్వలను పారాబోయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ మహోన్నత, డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ అరుణ, రాతణకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్,కౌన్సిలర్ పోనాగాంటి విజయ, ఏ ఎన్ ఎం ఎస్ వాణిశ్రీ, సరళ, మంజుల, రజిత, రాధ, రమ మరియు ఆషాలు స్వప్న, రహిమ,కార్యదర్శి అంకుసు, స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, గౌతమేశ్వరి అంగన్వాడీ టీచర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్టతో పర్యావరణ పరిరక్షణ..

28వ వార్డ్ లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



పర్యావరణ పరిరక్షణకై ఇంటింటా మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హుజురాబాద్ పట్టణంలోని 28వ వార్డులో ప్రజలకు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా గురు, శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ లు మాట్లాడుతూ%ో% ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారయ్యే వినాయక విగ్రహాలతో పర్యావరణం దెబ్బతింటుందని, తమ వంతు బాధ్యతగా పర్యావరణం కాపాడే ఉద్దేశంతో మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని ప్రతిష్టించి పూజించినట్లయితే పర్యావరణ పరిరక్షణతో పాటు శుభాలు కలుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గందె మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి



కే. వి. కే– గడ్డిపల్లి శాస్త్రవేత్త ఏ. కిరణ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట మునగాల మండల పరిధిలోని నరసింహుల గూడెం, రేపాల గ్రామాలలో గల వివిధ రకాల పంటలను పరిశీలించినట్లు కే. వి. కే – గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా పత్తిలో రసం పీల్చే పురుగులు అయిన పెనుబంక, పచ్చదోమ, తామరపురుగుల వంటివి గుర్తించారు వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి. లీ. లీటరు లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటరు నీటికి లేదా అసిఫేటే 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు.ప్రత్తి పంటలో వివిధ రకాల పోషకల నివారణకి నీటిలో కరిగే ఎరువులు అయిన (19:19:19) లేదా మల్టీ–కే (13:00:45) లేదా యూరియా 10 గ్రా. మరియు సుక్ష్మ పోషకాలు ఐదు గ్రాములు లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పంటలపై పిచికారి చేసుకోవాలి, పూత పిందె రాలకుండా ప్లానోఫిక్స్ ఒక ఎమ్ ఎల్ ని 5 లీటరు నీటిలో కలిపి వాడుకోవాలి. అదేవిధంగా లింగాకర్షణ బుట్టల ద్వారా గులాబి రంగు పురుగు నియంత్రించవచ్చు అని అవగాహన కల్పించారు. అధిక వర్షాలకు వివిధ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కె. వి. కే శాస్త్రవేత్త ఏ.కిరణ్, క్షేత్ర సహాయకుడు జి . సంతోష్, రైతులు బండారు వెంకటేశ్వర్లు, నంద్యాల వెంకట్ రెడ్డి, మొగిలిచెర్ల పరాశరాములు, అంకుర్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీహరి పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 06

ఈరోజు భారతినగర్ డివిజన్ బి.డి.ఎల్ కాలనీ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం.ఎల్.ఏ గూడెం మహిపాల్ రెడ్డి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించడానికి కోసం వినాయక చవితి రోజున మట్టి వినాయకుని పూజ చేయాలని కోరారు. .అందరు మట్టి విగ్రహాలు వాడాలని కోరారు. అంతకుముందు బి.డి.ఎల్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన నూతన గణేష్ మండపాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారం తో గణేష్ మండపం షెడ్ నిర్మాణం మరియు సివిల్ వర్క్ కొరకు కార్పొరేటర్ కాలనీ వాసుల నిధుల తో చేపేటడం జరిగింది

# స్నేహ శిక్షణ కార్యక్రమం

యునెసఫ్ వారి సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మాణం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం యునేసష్ సంస్థ ఆధ్వర్యంలో నేడు స్నేహ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని భారతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించారు అధ్యక్షురాలు లావణ్య అధ్యక్షతన వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పద్మలత మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలతో సంఘాలను చేస్తూ వారికి మంచి చెడు వివరణలు తెలియజేస్తూ, కౌమార బాలిక గ్రూపులు ఏర్పాటు చేయడంలో తల్లిదండ్రులను ఒప్పించడంతో పాటు పిల్లలకు అన్ని తెలుసు అనే భావన నుండి వారికి ఎన్నో విషయాలు తెలియజేసిన బాధ్యత ఫెసిలిటేటర్ గా వివోఏ లకు ఉందని బాలికల పట్ల జరుగుతున్న అసమానతలను బాల్యవివాహాలు మొదలగు అంశాల పట్ల సామాజిక స్పృహతో మనమంతా పనిచేయాల్సిందిగా తెలియజేశారు పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళల కోసం ఎన్నో విజయాలు సాధించిన మీకు కిషోర బాలికల విషయంలో కూడా విజయాలు సాధిస్తారని ఆ దిశలో మండలానికి మంచి పేరు తీసుకు రావాల్సిందిగా వివో ఏ లను కోరారు ఈ విషయంలో మండలంలో ఉన్న అన్ని రకాల లైన్ డిపార్ట్మెంట్స్తో సమన్వయ పరుస్తూ కిషోర బాలికల కోసం పనిచేయాల్సిందిగా పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలబాలికలు 20 శాతం జనాభాలో ఉన్నారని, అత్యధికంగా మన భారతదేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో7654400 బాల బాలికలు ఉన్నారనిఇందులో 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు ఉన్న బాలికల కోసం ప్రత్యేక స్నేహ సంఘాలు ఏర్పాటు చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఏపిఎం తెలిపారుకౌమార దశలో ఉన్న పిల్లలు రేపటి భావిభారత భవితవ్యానికి ఆధునిక భారతదేశానికి మార్గదర్శకాలుగా అవుతారు కాబట్టి వారి భవిష్యత్తును శ్రద్ధగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారి సమస్యలను సవాళ్లను రుగ్మతలను గుర్తించి ఆ దిశలో వారిని విజేతలుగా తీర్చిదిద్దడానికి బాలిక సంఘాలు ప్రముఖ పాత్ర వహించాలని తెలియజేశారు ఈ దిశలో పనిచేసే వాలంటీర్లు మన బాల్యాన్ని గుర్తుతెరిగి వారికి ఒక మార్గ నిర్దేశం చేయాల్సిందిగా ఏపీఎం శ్రీనివాస్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ నుండి వచ్చినటువంటి నర్సింహాస్వామి మాట్లాడుతూ 14 నుండి 18 సంవత్సరాల పిల్లల మనస్తత్వము ఆరోగ్య పరిస్థితి బిహేవియర్ చేంజ్ వాటిలో ఏది తప్పు ఒప్పు తెలియకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఆ పిల్లల పట్ల పెద్దలమైన మనము బలవంతపు నిర్ణయాలు చేయడం వల్ల వారి భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతుందని ఈ వయసులో ఉన్న పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం ద్వారా వారి సాధకబాధకాలను తెలుసుకుంటూ వారిని చైతన్యం చేయాలని వీరిలోనే కొంతమందిని గుర్తించి వారి సమస్యల పట్ల వారే అవగాహనతో ముందుకు పోయే విధంగా గ్రూపులు చేయవలసిందిగా శిక్షణలో పాల్గొన్న వివో ఏ లకు తెలిపారు బాలల హక్కులు పిల్లల కోసం కేటాయించిన పథకాలు బాల్య వివాహాలు బాల కార్మికులు ఆరోగ్యం పోషణ మొదలగు అంశాల పట్ల బాలిక సంఘాలకు ఏ విధంగా శిక్షణ ఇవ్వాలో టిఓటి లకు సీసీ లు రవీందర్ ,ఏకంబ్రాం, మాణిక్యం, శారదా, వెంకటయ్య, వివరించారు

ఈ కార్యక్రమంలొ మండల సమాఖ్య ఓబీ నాగరాణి, పద్మ, అన్ని గ్రామాల వివో ఏలు పాల్గొన్నారు

# ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సదస్సు జయప్రదం చేయాలి

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మండల కేంద్రంలో ఈనెల 10న కరీంనగర్ పట్టణం పద్మనగర్ ఇందిరా గార్డెన్ నిర్వహించే షెడ్యూల్ ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణపై సదస్సు జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ పిలుపునిచ్చారు డా"బా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోని షెడ్యూల్డు కులాల ప్రజలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగంలో రిజర్వేషన్ ల ద్వారా హక్కులను అధికారాలను కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు జనాభా పరంగా దాదాపు 80 లక్షలు మంది ఉన్నారు. ఉమ్మడిగా ఉన్న ఎస్సీ కులాలలో విద్య, ఉద్యోగ రంగాలలో మెజారిటీ ఉద్యోగాలలో కొంత మంది మాత్రమే లబ్దిపొందినారు. జనాభావరంగా ఎక్కువ శాతంలో ఉన్న మాదిగలకు విద్య, ఉద్యోగరంగాలలో సంక్షేమ పథకాలలో అన్యాయం జరుగుతుందని గ్రహించి ముంద క్రిష్ణ మాదిగ మరియు మాదిగల షెడ్యూల్డు కులాల ఏ, బి, సి, డి,వర్గీకరణ చేస్తే తప్ప మాదిగలకు న్యాయం జరగదని సుమారు 30 ఏళ్ళపాటు, మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు మరియు జిల్లాలో 9 రోజుల పాటు అమరణ నిరహార దీక్ష చేసి మరియు జేలు జీవితం గడిపినటువంటి గజ్జెల కాంతం ఇంకా మాదిగ రాజకీయ నాయకులు ఎంతో మంది సుదీర్ఘ పోరాటం, ప్రాణత్యాగం చేయడం వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వాలు రాంచంద్రరావు కమీషన్ మరియు ఉషామెహరా కమీషన్లు ఎస్సీల వర్గీకరణ న్యాయమైనదని చెప్పడం జరిగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయడం వలన మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు అందినవి. కానీ కొంతమంది. స్వార్ధపరుల వలన వర్గీకరణ ఆగిపోయినది.మందక్రిష్ణ మాదిగ మరియు మాదిగల నిరంతర పోరాటం వలన భారత ప్రధాన న్యాయస్థానం (సుప్రీం కోర్టు) షెడ్యూల్డు కులాల ఏ, బి, సి, డి, వర్గీకరణ చేయాలని చెప్పి ఆయా రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పును ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేస్తారని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 15% రిజర్వేషన్ అమలు చేయాలని సెప్టెంబర్ 10న కరీంనగర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో షెడ్యూల్డు కులాల ఏ, బి, సి, డి,వర్గీకరణపై సదస్సు నిర్వహించడం జరుగుతుంది. కావున మాదిగ సోదర సోదరీమణులు మరియు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయగలరని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజా సంఘాల జేఏసీ కార్యదర్శి మైస సాంబయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు పొడెటి వేణు జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ మండల నాయకులు వడ్లూరి అరుణ్ కుమార్ కొలుగూరు రవీందర్ శనిగరపు యుగంధర్ దొగ్గల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కులు కాపాడండి. ప్రభుత్వానికి విజ్ఞప్తి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జూలై 2023 నాటికి పెండింగ్లో ఉన్న మూడు విడతల కరువు భత్యాన్ని విడుదల చేస్తూ పిఆర్సీ నివేదికను తెప్పించి అమలు చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన గైని సాంబయ్య ఉద్యోగ విరమణ సమావేశానికి ముఖ్య అతిథిగా డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా రంగం గత పది ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైందని ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడం వల్ల చాలా పాఠశాలల్లో ఖాళీలు ఉన్నాయని ,అదేవిధంగా నాన్ టీచింగ్ సిబ్బంది కొరత అన్ని పాఠశాలలో ఉందని, ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు ఇచ్చిన తర్వాత మరిన్ని ఖాళీలు ఏర్పడినవని చాలా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని అదేవిధంగా మండల విద్యాధికారుల పోస్టులు గత రెండు దశాబ్దాలుగా ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకొని మండల విద్యాధికారుల పోస్టులు కూడా పదోన్నతుల ద్వారా నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటివరకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని కనీసం జూలై 2023 నాటికి పెండింగ్ లో ఉన్న మూడు డీఏలు విడుదల చేసి పిఆర్సీ నివేదికను కూడా తొందరగా తెప్పించి జులై 2023 నుంచి ఆర్థిక లాభం వర్తించే విధంగా అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సుధీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్,టిఎస్ జిఎల్ ఐసి , మెడికల్, సరెండర్ లీవు, రెగ్యులర్ వేతనాల, సెలవు వేతనాల బిల్లులను విడుదల చేయాలని కోరారు.డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ అర్హత గల స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు ఇవ్వడానికి ఉన్న అడ్డంకులు తొలగిస్తూ జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు ఇవ్వాలని కోరారు.డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ డిగ్రీ ,బి.ఇడి కల్గిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందేవిధంగా జీవోలు విడుదల చేసి పదివేల పిఎస్ హెచ్ ఎం పోస్టులు మంజూరు చేస్తూ పదోన్నతులు ఇవ్వాలని అలాగే ఉన్నత పాఠశాలల్లో తప్పని సరిగా ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించి డిజిటల్ బోధనా పరికరాలైన కేయాన్,ఐ.ఎఫ్ పి.బి , కంప్యూటర్ ల నిర్వహణ అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈనాటి ఉద్యోగ విరమణ అభినందన సమావేశానికి హాజరైన డిటిఎఫ్ రాష్ట్ర , జిల్లా,మండల బాధ్యులు మాట్లాడుతూ అభినందన గ్రహీత గైని సాంబయ్య , జి.ప.సె.పా ఇల్లందకుంట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉద్యోగంలో చేరిన నుండి ఉద్యోగ విరమణ వరకు వృత్తి నిబద్ధతతో పనిచేశారని వారి సేవలను గుర్తుచేసుకుంటూ సాంబయ్య ఎక్కడ పనిచేసినా విద్యార్థులతో ,తోటి ఉపాధ్యాయులతో ,అధికారులతో సృహృద్భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, అంతే గాక సంఘపరంగా డిటిఎఫ్ మండల బాధ్యులుగా పనిచేశారని, డిటిఎఫ్ సంఘకార్యకలాపాలు విజయవంతం చేయుటకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, తూముల తిరుపతి, జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యం.సదానందం,మండల బాధ్యులు సిహెచ్.వేణు, ఎస్.సంపతి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, పద్మ , మాలతి, రాములు, సమ్మిరెడ్డి, శ్రీధర్ , రమణారెడ్డి. డీటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వెంకట్రాజం, ఇల్లందకుంట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి , పి.రాజు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



ప్రజా గొంతుక/మర్రిగూడ: దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మర్రిగూడ మండల పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశ వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26,000 చెల్లించాలని ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని అని అన్నారు. దేశవ్యాప్తంగా ఆశాలు 10 లక్షల మంది పనిచేస్తున్నారు ఈ స్కీం లో పనిచేసే ఆషాలందరూ దళిత బలహీన వర్గాలకు చెందిన వారు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆశలను కార్మికులుగా గుర్తించాలి కనీస వేతనం 26,000 చెల్లించాలని గ్రాడ్యుటీ మరియు పెన్షన్తో సహా అన్ని సామాజిక భద్రత ప్రయోజనాలకు నెలకు పదివేల రూపాయల కంటే తక్కువ కాకుండా చెల్లించాలి అన్ని రకాల పెండింగ్ బిల్లు తక్షణమే చెల్లించాలి అని అన్నారు. ఆశాలకు పనిభారం తగ్గించాలి అని,పారితోషకం లేని పనులు చేయించకూడదు అన్నారు. అదేవిధంగా అంగన్వాడీలకు గ్రేట్ వర్తింపజేసి ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును స్కీం వర్కర్ లో భాగమైన ఆశలకు వర్తింపచేయాలని, ఆరు నెలల వేతనంతో కూడిన ప్రస్తుత సెలవులు అమలు చేయాలని 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని మెడికల్ సెలవుల కోసం కచ్చితంగా నిబంధనలు రూపొందించాలని, అదేవిధంగా విధుల కోసం ఆశలకు ప్రయాణ ఖర్చులను వాస్తవ రూపంలో చెల్లించాలి, లేబర్ కోడ్స్ ను ఉపసంహరించుకోవాలి అని, ఆశలను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జంపాల వసంత, మట్టం భాగ్యమ్మ,ఏర్పుల పద్మ,యాదమ్మ,ఊరి పక్క మేరీ,అందుగుల యాదమ్మ, రామావత్ జయమ్మ,లక్ష్మి, విజయమ్మ, కాలం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని లయన్స్ క్లబ్ సర్వీసు సెంటర్ నందు గురువారం సూర్యాపేట పట్టణంలోని పలువురు ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ప్రాజెక్టు ఆఫీసర్ లు ఫిరోజ్ కుమార్, మీలా వంశి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని అన్నారు. ప్రతి విద్యార్థికి తరగతి గదిలో సమాజం పట్ల అవగాహన ను, విషయ పరిజ్ఞానం, సబ్జెక్టు లను భోధించేది, వ్యక్తినిర్మాణం చేసేది ఉపాధ్యాయులే అని అన్నారు. పాఠశాలలోనే విద్యార్థి భవిష్యత్తు ప్రణాళిక రూపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కన్వీనర్ పటేల్ నర్సింహ రెడ్డి, కో కన్వీనర్ నూకల వెంకటరెడ్డి, రీజనల్ ఛైర్మన్ గుడిపూడి వెంకటేశ్వర రావు, సెక్రటరీ వెంపటి శభరినాథ్, న్యాయవాది బొమ్మగాని శ్రీనివాస్ లు, ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మడి కృష్ణయ్య నాగమణి, పోతుగంటి శ్రీనివాస రావు, కె.సత్యనారాయణ రెడ్డి, ఉపేందర్ , పి. గీత, పుప్పాల వీరన్న, కృష్ణమూర్తి, కృష్ణమాచార్యులు, మమత, చీకూరి కృష్ణ, మల్లికార్జున్, ముత్యాల స్వాతి, కావేటి కృష్ణ ప్రియ, సులోచనలను సన్మానించారు.

## కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఐకేపి ( మెట్లు ) భవనం

మంగపేట // ప్రజా గొంతుక //సెప్టెంబర్ (06): కురుస్తున్న భారీ వర్షాల దృష్ట శిధిలావస్థలో ఉన్న భవనాలు ఎప్పుడు కులుతాయో అర్థం కానీ పరిస్థితి. ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం (ఐకెపి) భవనం పరిస్థితి కూడా అలానే కనిపిస్తుంది. ఈ భవనం 2014 సంవత్సరం లో 25 లక్షల రూపాయలతో నిర్మించిన కూడా నాణ్యత లేకుండా పోయింది. అప్పటి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తో కాంట్రాక్టర్లు ఇష్ట రాజ్యాంగ నాశిరకంగా నిర్మించడం తో 14 సంవత్సరలకే కూలిపోయే దశకు చేరుకుంది. భవనం లోపల ఫ్లోరింగ్ దిగిపోయి గోడలు నేర్రలుబాసి గోతులు ఏర్పడి బయటనుండి పాములు తేళ్లు చేరుతున్నాయి. అయినా కూడా ప్రతి నెల 2 సార్లు సమావేశం ఏర్పారుస్తున్నారు. సమావేశాలకు హాజరయ్యే మహిళలలు భవనం లో కూర్చునేందుకు ఇబ్బందిపడుతున్నారు. మరోపక్క భవనం మెట్లు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి. ఇంతటి ప్రమాదకరంగా ఉన్న ఐకేపి భవనం లో సమంధిత అధికారులు ప్రతి నెల సమావేశాలు నిర్వహించడం గమనార్హం. కాబట్టి ఇప్పటికి అయినా సంబంధిత అధికారులు చొరవ తీసికొని మరమ్మతులు చేసి కార్యకలాపాలు నిర్వహించాలి అని మండలం లో ఉన్న మహిళాసంఘాలు కోరుకుంటున్నాయి..



## వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాల పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి :



కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఆమనగంటి అలివేలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డిండి మండల కేంద్రంలో మట్టి వినాయకులను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో డానియల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు పాటు పడాలని మట్టి విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేసుకోవాలని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అందుకని మట్టి గణపతి మహా గణపతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఏటి రాధిక కృష్ణ. బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ. పంచాయతీ కార్యదర్శి జంగయ్య. పానుగంటి నర్సింహా. శ్రీనివాస్ గౌడ్ ఎలాకుర్తి మల్లేష్ సముద్రాల రమేష్. సైదా, అంజి యాదవ్, సాయి గౌడ్,పోలా వెంకటేష్,ముచర్ల విజయ్, శ్రీనివాస్, రమేష్, అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు అరగంట కేటాయించండి

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



ప్రతి ఆదివారం ఒక అరగంట పరిసరాల పరిశుభ్రతకు కేటాయించి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా బిసి అభివృద్ధి బీరం సుబ్బారెడ్డి అన్నారుజిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ ఏ,బీ బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మికతనికి చేశారు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వారికి అల్పాహారం స్వయంగా వడ్డించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని దోమల నివారణ పరిసరాల పరిశుభ్రతకు విద్యార్థులు అందరూ ప్రతి ఆదివారం ఒక అరగంట కేటాయించి పరిసరాలు శుభ్రపరచుకోవాలని అన్నారు నిలువ నీటిలో డెంగ్యూ , మలేరియా, టైపాడ్, చికెన్ గున్యా కారకులైన దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతాయని వాటి నివారించడానికి వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలలో నిలువ నీరు లేకుండా చూసుకోవడం ఒక్కటే మార్గమని అని అన్నారు విద్యార్థులను వసతి గృహం దాబా పైకి తీసుకెళ్లి వాటర్ ట్యాంక్ లో ఎక్కువ రోజులు నిలువ నీరు ఉండడం వల్ల నాచు పేరుకుపోయి దోమలు గుడ్లు పెట్టడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు స్వయంగా చూపించారు వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ సామాన్లు, టైర్లు, కొబ్బరి బోండాలు, సీసాలు, తదితరుల సామాన్లు ఆరు వేటగాని మిద్దె పైన గాని పడేయటం వల్ల వాటిలో వర్షపు నీరు చేరి వారం రోజులు అలాగే ఉండిపోతే డెంగ్యూ , చికెన్ గున్యా , మలేరియా వంటి వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతాయని వాటి వల్ల విష జ్వరాల బారిన పడవలసి వస్తుందని అన్నారు అందుకని ప్రతి విద్యార్థి కూడా ప్రతీ ఆదివారం ఒక అరగంట కేటాయించి పరిసరాల పరిశుద్ధతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని అన్నారు విద్యార్థులకు విష జ్వరాలకు సంబంధించిన ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలించి చికిత్స అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారికి ఆదేశించారు విద్యార్థులకు ప్రతిరోజు మెనూపకారంగా నాణ్యమైన వేడి భోజనం అందించాలని వంటగది పరిసర ప్రాంతాలు ప్రతిరోజు శుభ్రపరచాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్ ఆంజనేయులు వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం

20 వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ క్షేమం అని సిడిపిఓ సుబ్బలక్ష్మి, 20వ వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం 20వ వార్డు జమ్మిగడ్డలో పౌష్టికాహార వారోత్సవాలో వారు పాల్గొని మాట్లాడారు పౌష్టికాహారం తోనే తల్లి బిడ్డ క్షేమమని, గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవాలని దానివలన రక్తహీనత లేకుండా సుఖ ప్రసాదం జరుగుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన తొందరగా కోలుకోలేరని పూర్తి అనారోగ్యానికి గురవుతారని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని వారికి అదనంగా ఒక గుడ్డు, 100 ఎంఎల్ పాలు, బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా పిల్లల్ని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ దాసరి నగిత, అంగన్వాడీ టీచర్స్ భరణి రెడ్డి,అనేలా, పద్మావతి, అంగన్వాడి ఆయాలు,పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జిట్టాను కెసిఆర్ మోసం చేశారు



ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ నాయకుడు భువనగిరి నియోజకవర్గంలో ఉద్యమాన్ని భుజాన వేసుకొని నడిపించిన కీర్తిశేషులు జిట్ట బాలకృష్ణారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిట్ట బాల కృష్ణారెడ్డిని. కెసిఆర్ మోసం చేశారని ఉద్యమ సమయంలో జిట్టా బాలకృష్ణారెడ్డి చేత ఖర్చులు పెట్టించి వాడుకొని కేసీఆర్ వదిలేశాడని ఆయన అన్నారు అంతిమయాత్రలో పాడే మోసిన అనిల్ కుమార్ రెడ్డి అభిమానుల మధ్య చివరి అంతిమయాత్రలో పాల్గొనడం బాధాకరమని ఆయన అన్నారు అభిమానులు ఉద్యమకారులు మధ్య అంతిమయాత్ర కొనసాగింది

## జిట్ట అంతిమయాత్రలో డాక్టర్ చెరుకు.సుధాకర్



యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కీర్తిశేషులు జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం తీరని లోటు అని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు ఆయన శుక్రవారం అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం ఉద్యమకారులకు తీరని లోటు అని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు డాక్టర్ చెరుకు సుధాకర్ వెంట వందలాది మంది ఉద్యమకారులు తరలివచ్చారు

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు బియ్యం ఇవ్వని మిలర్లపై చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు బియ్యం ఇవ్వని మిలర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ ఛాంబర్ లో సివిల్ సప్లయి అధికారులతో సి.యం.ఆర్ రైస్ పై సమీక్ష నిర్వహించారు. బియ్యం ఇస్తున్న రైస్ మిల్లులను ప్రశంసించారు. వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వకపోవడం అనేది సరికాదని దీనివల్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. బియ్యం ఇవ్వకుండా మొండిగా ఉన్న రైస్ మిల్లులు అబ్రార్ ఇండస్ట్రీ, సత్య ఇండస్ట్రీ తిరుమల ఇండస్ట్రీ, శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీ లపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వని రైస్ మిల్ యజమానులపై వెంటనే కేసులు బుక్ చేయాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోకుండ కాలాయాపన చేస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. వరి ధాన్యం తీసుకొని రైస్ మిల్లులో ధాన్యం లేని రైస్ మిల్లులపై సమీక్ష. నిర్వహించారు. ఇప్పుడు బియ్యం ఇవ్వని రైస్ మిల్లులు ఇక నుండి ధాన్యం ఇవ్వవద్దని సివిల్ సప్లై అధికారినీ ఆదేశించారు. ఇప్పటికే ఫారం 2 ద్వారా నోటీస్ ఇచ్చిన మిల్లులకు ఫారం 3,4 ద్వారా నోటీస్ జారీ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, డి టీలు పాల్గొన్నారు.

### టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

# నియామకం పట్ల హర్షం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల గౌడ సంక్షేమ సంఘం నాయకులు రంగు ముత్యంరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం గౌడ సామాజిక వర్గానికి గౌరవాన్నిచ్చే విధంగా ఉందని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకం గౌడ సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వివాదరహిత నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినందుకు తెలంగాణ వ్యాప్తంగా గౌడ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం గౌడ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను మరింతగా పెంచుతుందని అన్నారు .మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి విశేష కృషి చేసిన ఏ ఐ సి సి అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గౌడ సామాజిక వర్గం తరఫున రాహుల్ గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మం వరద బాధితులకు బోనకల్ భక్త బృందం సహాయం

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



ఇటీవల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాల వలన ఖమ్మంలోని మున్నేరు పొంగి చుట్టుప్రక్కల నివాస ప్రాంతాలు నీటిలో మునిగిపోయి అక్కడ నివసిస్తున్న ప్రజల ఇళ్లలోకి నీరు చేరి ఇంటిలోని వస్తువులన్నీ కొట్టుకుపోయి నిరాశ్రయులైనారు. వీరికి బోనకల్ శ్రీ షిరిడి సాయిబాబా భక్త బృందం మరియు భజన బృందం ఆధ్వర్యంలో శుక్రవారం వరద బాధితులకు 300 మందికి అన్నం పొట్లాలు, మినరల్ వాటర్, 50 మందికి దుప్పట్లు, కండువలు అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో వేమా లలిత, తెల్లాకుల రజిని, గెల్లా సుభాషిని, మండలి లక్ష్మి, కలవల కస్తూరి, మోర్ల మంగమ్మ, రంగా అనురాధ,అజ్జంపూడి నాగమణి, వెచ్చ శ్రీదేవి, గాలి స్వప్న, పొన్న%శీ% ఉమా, నరెడ్ల తిరుపతమ్మ, మోర్ల సుజాత, రైల్వే నిరోషా, కట్టంగూరి పద్మ, నేరడ శిరీష, పోటు వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీను, మోర్ల శ్రీను, కళ్యాణపు సుధాకర్ తదితరులు ముంపు వరద బాధితులకు సహాయం అందజేశారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామి

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ సమగ్ర కులగణన చేసి స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ అమలు హామి నెరవేర్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు దీక్షా కార్యక్రమంనిర్వహించారు.రాష్ట్ర కార్యదర్శి అరవిందస్వామి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు మాట్లాడుతూ ఎలక్షన్ హామిలను వెంటనే అమలు చేయలని డిమాండ్ చేస్తున్నామని లేనియెడల వ్యతిరేకతన ఎదుర్కుంటారని పేర్కొన్నారు. రిజర్వేషన్ కల్పిస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచి పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఎటువంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తామని చెప్పిన ఇంతవరకు అమలుపరచడం లేదు కాంగ్రెస్ పార్టీపై నిరసనగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని శుక్రవారం రోజు విజయవంతం చేయసిన బిసి నాయకులకు వివిధ సంఘాలు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం అరవింద్ స్వామి పాల్గొన్నారు.అతిథులుగా చెన్నరాములు ముదిరాజ్, గంధం నాగరాజు, గోపాలకృష్ణ యాదవ్, ఏదుల శరత్ గౌడ్, మోష, గండు శివుడు, రమేష్ సిపిఐ, ఉందేకోటి ఆంజనేయులు, గన్నోజి రవికుమార్, మరియు నాయకులుగా, చలమారెడ్డి, గడ్డిగోపుల మహేష్, తిరుపతయ్య, శివ స్వరూప్ గౌడ్, సుభాష్ చంద్ర, కళ్యాణ్ యాదవ్, మనోహర్ యాదవ్, జాకీర్,కృష్ణ, సురేష్ యాదవ్, రవి గౌడ్,తిరుమలాపూర్ బాలు, జాఫర్, సందీప్ కుమార్ పాల్గొన్నారు

# తెలంగాణ టీపీసీసీ అధ్యక్షునిగా శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.

సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు.

తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 6 :



తెలంగాణ టీపీసీసీ అధ్యక్షునిగా నియమించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. బొమ్మ మహేష్ గౌడ్ ఎన్ఐసీయూ నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉంటూ, పార్టీ కష్టకాలంలో, పార్టీ బలోపేతానికి కృషి చేసినటువంటి నాయకుడు, బీసీ బిడ్డకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరఫున హార్దిక శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# నూతన పి సి సి. అధ్యక్షులు గా ఎన్నికైన. మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు

మాజీ సర్పంచ్ గీరెడ్డి. మహేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 06.23.కామారెడ్డి జిల్లా.



రామారెడ్డి మండలం పోసానిపెట్ గ్రామ మాజీ సర్పంచ్. మహేందర్ రెడ్డి.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి నియమించినందుకు వారికి శుభాకాంక్షలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ కార్గే మరియు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలుపడం జరుగుతుంది తెలిపిన వారు రామారెడ్డి మండల్ మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి

# ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి లో జిల్లా ప్రజలు సభ్యత్వం తీసుకోవాలి



బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావుసభ్యత్వం నమోదు కోసం 8800 00 2024 కు మిస్ డ్ కాల్ చేయాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ లో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కోసం 8800 00 2024 నంబర్ కు మిస్ డ్ కాల్ చేయాలని అన్నారు. గురువారం నాడు సూర్యాపేట పట్టణంలోని బిజెపి కార్యాలయం నందు జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ హబీద్ కు పార్టీ సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియ దేశవ్యాప్తంగా జరుగుతుందని, సెప్టెంబరు ఒకటవ తేదిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆన్ లైన్ లో మొదటి సభ్యత్వం తీసుకున్నారని, ఆన్ లైన్ లో బిజెపి సభ్యత్వం నమోదు ప్రక్రియ లో జిల్లా ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని పార్టీ కి మద్దతు ఇవ్వాలని అన్నారు. దేశభక్తి , జాతీయ వాద భావజాలంతో భారత్ ను నరేంద్ర మోడీ శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. తెలంగాణ లో గతంలో పరిపాలించిన బిఆర్ ఎస్ పార్టీ అవినీతిలో కూరుకు పోయిందని, బిఆర్ ఎస్ ప్రజాదరణ కోల్పోయిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడం లేదని, మహిళలకు ఇచ్చిన హామిలు విస్మరించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 6: మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ ను పరిరక్షించడంతోపాటు వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలను కోరారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకరటి. ఎస్. తన ఛాంబర్స్‌లో బాల సదనం బాలికలకు, అంగన్‌వాడీ టీచర్లకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅందరికీ గణేష్ ఉత్సవాల సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుడు మీ జీవితాల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా శుభం కలిగేలా ఆశీర్వాదం ఉండాలన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనక విగ్రహాలతో వాతావరణ కాలుష్యంతో చిన్న వయసు లోనే క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, వ్యాధులు వస్తున్నందున ప్రజలు ఇప్పటినుండి మార్పులు చేపట్టి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం అందించాలని అన్నారు. మట్టి వినాయకులు పెడితే ఆశీర్వాదం పుణ్యం ఎక్కువ ఉంటుందని, అందరూ మట్టి వినాయకులు పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణ లత లెనినా, సీడీపీఓ శిరీష, సూపర్‌వైజర్ కావ్య, చిల్డ్రన్స్ హెూం సూపరింటెండెంట్ సుమతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి కృష్ణవేణి, ఏవోటీలు, చిల్డ్రన్ హెూమ్ బాలికలు పాల్గొన్నారు.

# అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్యం అందించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

టిపా స్కానింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 6: అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ కార్య క్రమాలు, నేషనల్ హెల్త్ మిషన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వైద్యాధికారుల తో రివ్యూ నిర్వహించారు.ముందుగా వర్షాకాలం కొనసాగుతున్నందున కాలంలో వచ్చే వ్యాధులకు సంబంధించిన కార్యక్రమం పైన సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ నీ ప్రస్తుత డెంగ్యూ కేసులు మలేరియా కేసులు ఎక్కడ నమోదవు తున్నాయి వాటిని ఏ విధంగా పర్య వీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఎన్ని కేసులు ఉన్నవి ఇక ముందు ఏవిధంగా కార్యాచరణ తయారు చేసుకుంటున్నారని సమీక్షించగా, జిల్లాలో ప్రతి గ్రామంలో ఆశా ద్వారా అవగాహన కార్యక్రమం ఇంటింటి లార్వా సర్వే వైద్యాధికారుల మెడికల్ క్యాంప్స్ గ్రామపంచాయతీలచే సానిటేషన్ యాక్టివిటీ చేస్తున్నామని ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపారు. నేషనల్ ప్రోగ్రాం అయిన అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ ని షుగర్ బీపీ క్యాన్సర్ పాలియేటివ్ కేర్ ఎల్డర్లికేర్ కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 16 వేల మంది బీపీ మందులు వాడుతున్నట్టు 4000 మంది షుగర్ మాత్రలు వాడుతున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ వివరించడం జరిగింది. ఇతర ప్రోగ్రామ్స్ అయినా మాత శిశు సంరక్షణ కార్యక్రమం,పిల్లల టీకా కార్యక్రమాలను కూడా సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ లైన డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్లను కలెక్టర్ సమీక్షించడం జరిగింది. డి ఎం అండ్ హెచ్ ఓ అన్ని ప్రోగ్రామ్స్ పైన వివరంగా కలెక్టర్ కు తెలియపర్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యాధి ఏ ప్రాంతంలో ఎక్కువగా నమోదవుతుంది దానికి గల కారణాలను విశ్లేషించా ల్సిందిగా రిపోర్ట్స్ సంబంధిత వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి మెడికల్ ఆఫీసర్ విధులకు సక్రమంగా హాజరవుతూ ప్రజలతో మంచిగా ప్రవర్తించాలని సూచించారు.ఈ సమావేశం లో డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డాక్టర్ భవ్యశ్రీ లు పాల్గొన్నారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ గౌడ్

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి //షేక్ షాకీర్// హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజవర్గం లోని ప్రజలకు వినాయక చవితి సందర్భంగా హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ గౌడ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిదేవుడైన వినాయకుడు సర్వవిఘ్నాలను తొలగించి ప్రజలకు మంచి చేకూర్చాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని, భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

# స్వంత నిధులతో పాఠశాలలలో అభివృద్ధికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయులు మీసాల మల్లికార్జున్

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక హర్షిస్తున్న విద్యార్థులు గ్రామ ప్రజలు
ప్రజా గొంతుక ప్రతినిధి/డిండి :



నల్లగొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన  మీసాల మల్లికార్జున్ నాగర్ కర్నూల్ జిల్లాలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్నారు గత కొన్నాళ్లు ప్రైవేట్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. గత 13 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ తన తాత పేరిట స్థాపించిన ఎంసీఏ ఫౌండేషన్ ( మీసాల.చెల్లయ్య ఫౌండేషన్) ద్వారా తన సొంత నిధులతో పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడు విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పి ఎంతోమంది విద్యార్థులను గురుకులాలకు, నవోదయ పాఠశాల లకు పంపారు,గురుకుల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఎంతో మంది విద్యార్థుల పైచదువుల పట్ల అవగాహణలు కల్పించారు, ఉన్నత  చదువుల పట్ల ఏ రకంగా పోతే ఎన్ని ఉపాధి అవకాశాలు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించేవాడు,వివిధ రకాల ప్రభుత్వ పథకాలు, స్కాలర్ షిప్ ల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సకాలంలో తెలియజేసి లబ్ధిపొందేలా కృషి చేసేవాడని, మొత్తం 18 సంవత్సరాల బోధనాకాలంలో ఎందరో విద్యార్థుల భవిష్యత్తు కు తన బోధనతో బంగారు బాటలు వేసేవాడని ఎంతోమంది విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా, డాక్టర్లు గా, ఇంజనీర్లుగా,టీచర్లు గా తీర్చిదిద్దాడని ఎంతోమంది విద్యార్థులు రాజకీయాల వైపు వెళ్లి ప్రజలకు సేవ చేస్తున్నారని అంతేకాక  తాను పని చేసిన పాఠశాలల్లో మొక్కల పెంపకం, పూల చెట్ల పెంపకం, చేసేవాడని శేషాయికుంట పాఠశాల కు ప్రహారీ గోడ లేకపోవడంతో తన సొంత నిధులతో చుట్టూ జాలి తీగతో  ఫెన్సింగ్ చేయించారు,నూతన తలుపులు చేయించడం,పాఠశాల కు గేటు చేయించడం, మంచి నీటి సదుపాయం కల్పించడం , గ్రామ్య స్వచ్ఛంద సేవ సంస్థ ద్వార పిల్లలకు బూట్ల పంపిణీ, అదే విధంగా డిండి మండలంలో  చెరుకుపల్లి, తవక్లాపూర్, రహమంతాపూర్,హై స్కూల్స్, పాఠశాలల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం, మరియు చెరుకుపల్లి హైస్కూల్, వివేకవర్ధిని హైస్కూల్, తవలాపూర్ హైస్కూల్లో పదవ తరగతి టాపర్ విద్యార్థులకు నగదు బహుమతి, షీల్డ్స్ బహుకరణ, సన్మానాలు చేయడంలాంటి  ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు,వరద బాధితులకు సహాయం చేయడానికి నిధుల సమీకరణ,గ్రామాలలో వివిధ సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించడం, పెనిమిల్ల ప్రాథమిక పాఠశాలలో మారం భూపాల్ రెడ్డి  ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు, టై బెల్ట్స్, ప్లేట్స్,గ్లాసులు, నోట్ పుస్తకాలు సేకరించడం తదితర ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను అందుకుంటున్నాడు ఆయన సేవా , పనితీరులను గుర్తించి గతంలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు రాష్ట్ర స్థాయి లో, జాతీయ స్థాయిలో పలు అవార్డులను అందుకున్నారు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా,తెలంగాణ మాజీ రాష్ట్ర మంత్రి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా , ప్రముఖ కవుల వారసుల చేతుల మీదుగా,అవార్డులు అందుకున్నారు, అంతే కాక విద్యరత్న" బిరుదుతో పుడమి సాహితి వేదిక సన్మానించారు, దళిత రత్న అవార్డు కూడా తెలంగాణ ప్రభుత్వం తరపున అందుకున్నారు ఆయన సేవలను గుర్తించిన విద్యా శాఖ తెలంగాణ ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లా లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి ఉపాధ్యాయ దినోత్సవం నాడు తేజ కన్వెన్షన్ హాల్ నాగర్‌కర్నూల్ లో ఎమ్మెల్సీ కె.దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కె.రాజేష్ రెడ్డి, డీఈఓ గోవిందరాజులు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ , తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా సన్మానం చేసి సత్కరించారు ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ గతంలో  పలు సంస్థల నుండి అవార్డులను, సత్కారాలను పొందడం ఎంతో సంతోషకరమని తెలంగాణ ప్రభుత్వం నుండి అధికారికంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు ఇక నుండి మరింత బాధ్యతలతో విధులను నిర్వహిస్తూ సమాజానికి ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భావి భారత పౌరులను , సమసమాజాన్ని నిర్మించుటకు కృషి చేస్తానని తెలిపారు.

## మొబైల్,పోతే..సి.ఇ.ఐ.ఆర్,పోర్టల్, లోఫిర్యాదు చేయండి...



రికవరీ చేసినసిబ్బందిని అభినందించిన,జిల్లాఎస్పీ, టి. శ్రీనివాస రావు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

మొబైల్,ఫోన్,యజమానులుతమఫోన్,పోగొట్టుకుంటేచింతించవద్దని తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధితపోలీస్,సిబ్బందిరికవరీచేసిఅప్పగించడంజరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా పరిధిలోని సెల్ ఫోన్ యజమానులుపోగొట్టుకున్నసెల్,ఫోన్లస్వాధీనంకుసంబందించిసిఇఐఆర్ పోర్టల్ ద్వారాఎక్కువ మొబైల్స్ రికవరీ చేసిన  ఐజ, గద్వాల్ టౌన్, గద్వాల్ రూరల్, శాంతి నగర్, గట్టు, ఆలంపూర్ పోలీస్,స్టేషన్,లసిబ్బందిని తన జిల్లా పోలీస్ కార్యాలయంలోశుక్రవారం జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనంకాని,పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కోసం ప్రతిపోలీస్,స్టేషన్ పరిధిలోప్రత్యేకవిభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాపరిధిలో ఇప్పటి వరకు 2332 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదుచేయగా,ఇందులో 1330 సెల్ ఫోన్లను గుర్తించిఅందులోఇప్పటి వరకు 849 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ఫోన్,యజమానులకు అందజేయడం జరిగిందని,సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై  డిపార్ట్మెంట్ఆఫ్,టెలీ-కమ్యూనికేషన్,సి.ఇ.ఐ.ఆర్పోర్టల్,నుఅందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచిఫలితాలు రాబట్టడంజరుగుతుంద నీజిల్లాఎస్పీఅన్నారు.ఎవరైనమొబైల్,పోగొట్టుకున్నలేదా,దొంగిలించబడిన వెంటనేసి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకుసూచించారు.ఈ కార్యక్రమంలో డిసీ ఆర్బీ ఎస్సైరజిత,పోలీస్ సిబ్బందిఆకాష్ ,బిమేశ్, రఘునాథరెడ్డి,వీరెష్,మస్తాన్,మహేశ్తదితరులుపాల్గొన్నారు.

## సురేష్,కుమార్,ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యసంఘంనాయకులు...

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్,జూనియర్,సివిల్,కోర్ట్,న్యాయవాదుల సంఘం అధ్యక్షుడి గా ఏకగ్రీవంగా ఎన్నికైన మలిపెద్ది సురేష్ కుమార్ ను ఆర్యవైశ్య సంఘం సోదరులు మరియు అలంపూర్,శ్రీవాసవినిత్యాన్నదానసత్రం,అలంపూర్ పట్టణ  ఆర్య వైశ్య  సంఘం సంయుక్తంగా వారిఆధ్వర్యంలోశుక్రవారం అల్లంపూర్ లోని శ్రీవాసవి నిత్యాన్న దాన సత్రంలోనిటిజీవెంకటేష్ ప్రాంగణంలో అలంపూర్  న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యకులు మలిపెద్ది సురేష్ కుమార్ నుశాలువాపూలమాలలతోమేమెంటోఅందించి ఘనంగా,సన్మానించారుఅనంతరం జోగులాంబ, బాలబ్రహ్మేశ్వరఆలయాలమాజీధర్మకర్త,వెంకట్రామయ్యశెట్టిమాట్లాడుతూ,  అలంపూర్ కోర్టు న్యాయవాదులుమాఆర్యవైశ్యమిత్రునినీ(మలిపెద్ది సురేష్ కుమార్ ను)అలంపూర్ కోర్ట్ బార్ అసోసియేషన్,అధ్యక్షులుగాఏకగ్రీవంగాఎన్నుకున్నందుకున్యాయవాదులందరికీ,హృదయపూర్వకధన్యవాదాలుతెలియజేస్తూ,న్యాయవాదుల సంక్షేమానికిసురేష్ కుమార్ తప్పక తన వంతుగా కృషి చేస్తారని ఆశిస్తూ,అంకితభావంతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలనివెంకటరామయ్యశెట్టిఆకాంక్షించారు.జోగులాంబ మాత,శ్రీ వాసవి మాతఅమ్మవారి అనుగ్రహంతో ఇంకా మరెన్నోఉన్నతపదవులను అధిరోహించాలని, ఆయనకు ఆర్యవైశ్య సంఘం సోదరుల సహాయ సహకారాలు తప్పక ఉంటాయని ఆయన తెలియజేశారు.ఈ,కార్యక్రమంలోఅలంపూర్ ఆలయాల మాజీ చైర్మన్ న్యాయవాది నారాయణరెడ్డి ,న్యాయవాదులు నాగరాజు యాదవ్,గవ్వలశ్రీనివాసులు,షాబాద్,తిమ్మారెడ్డి, ఆంజనేయులు , గజేందర్ గౌడ్, లక్ష్మణ్ మరియు ఆర్య వైశ్య సంఘంఅధ్యక్షులుఇస్కాల రవి ప్రకాష్ , టిఆర్ ఎస్ అలంపూర్ పట్టణ అధ్యక్షుడు అలంపూర్ జోగులాంబ, బాలబ్రహ్మేశ్వరఆలయాల ఆలయాల మాజీ ధర్మకర్తవేంకటరామయ్య శెట్టి,  శ్రీవాసవి నిత్యాన్న దానసత్రం అధ్యక్ష కార్యదర్శులు చిల్కుర్ రమేష్ గుప్త , నాగరాజు, నిత్యాన్న దానసత్రంవ్యవస్థాపకులుజూటూరుబాలస్వామి,సభ్యులువేణుగోపాల్, కృష్ణ మూర్తి, కుమార్ తదితరులుపాల్గొన్నారు



## ప్రభుత్వ విద్య మెరుగైనప్పుడు మీ పిల్లలు ప్రైవేట్ కి ఎందుకు?


గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కలిగించాలిప్రభుత్వ విద్యార్థులతో సమానంగా ప్రైవేటు విద్యార్థులకు క్రీడల్లో అవకాశం ఇవ్వాలి కాంటెస్ట్ ఎమ్మెల్యేగంగవరం రామకృష్ణారెడ్డి



వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పదాధికారులు, ప్రజాప్రతినిధులు  ఒక వర్గాన్ని మెప్పించడం కోసం పదేపదే ప్రైవేటు విద్యా సంస్థలను, వారి ఉపాధ్యాయులు తక్కువ చేసి మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలకు కూడా ఉచిత విద్యుత్ సౌకర్యం కలిగించాలని డిఫీటెడ్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య కంటే, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని పబ్లిక్ పరీక్షల్లో ప్రైవేట్  మంచి ఫలితాలు సాధిస్తున్నాయని ప్రైవేటు పాఠశాలలు లేకుంటే ప్రభుత్వము విద్యా వ్యవస్థను నడపలేదని ఆయన అన్నారు. ఉచిత విద్యుత్ సౌకర్యం కలిగించ లేకున్నా ప్రైవేటు విద్యాసంస్థల కామర్షియల్ టాక్సీలు కాకుండా డొమెస్టిక్ విధానంలో పన్ను లు వసూళ్లు చేయాలని ఆయన అన్నారు. విద్యాసంస్థలపైన ప్రభుత్వ పారమైన పర్యవేక్షణ కూడా ఉండాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సమానంగా ప్రైవేటు విద్యార్థులకు కూడా ఆట పోటీలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఎంతోమంది విద్యార్థులు ప్రతిభ ఉన్నప్పటికీ ప్రవేట్ పాఠశాలలో ఉండే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రభుత్వము నిర్లక్ష్యం చేసినది అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులు, మంత్రులు ముఖ్యమంత్రి సైతం ప్రైవేటు ఉపాధ్యాయులఅంటే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించలేక ప్రైవేట్ లో పనిచేస్తున్నారని మాట్లాడడం హాస్యస్పదంగా ఉందన్నారు. మరి వారు  చెప్పింది నిజమైతే ఫలితాలు ఎలా ఉన్నాయి, అంతెందుకు ప్రైవేటు పాఠశాలలో సరైన బోధన లేనప్పుడు ప్రజా ప్రతినిధుల పిల్లలు, న్యాయవాదుల పిల్లలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు, ఎక్కడ చదువుతున్నారు. అర్థంపర్థం లేని మాటలతో ఉట్టిగా కాలయాపన చేస్తూ చిత్తశుద్ధి లేకుండా అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లు ప్రజల సొమ్ము ప్రజల కష్టాజితాన్ని అన్ని ప్రభుత్వాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఢిల్లీ మిఠాయి వాళ్ళ స్వీట్ హౌమ్ బేకరీ షాప్ ను ప్రారంభించిన బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్


ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి (సెప్టెంబర్ 06)




కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదురుగా  ఢిల్లీ మిఠాయి వాళ్ళ స్వీట్ హౌమ్ బేకరీ నంకిన్  చాట్ జ్యూస్ షాప్ ను గురువారం రోజు ప్రారంభించిన బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా  బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఢిల్లీ మిఠాయి వాళ్ళ యాజమాన్యానికి  మరియు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతు  చాలా రకాల స్వీట్స్ తో క్వాలిటీలో ఎలాంటి కాంప్రమైజ్ కాకుండా మంచి రుచికరమైన స్వీట్స్ అందిస్తున్నారని అలాగే రేపు రాబోయే వినాయక చవితి సందర్భంగా వినాయకుడికి సమర్పించే లడ్డు కూడా 200 రూపాయలకే కిలో తక్కువ ధరకే అందిస్తారని తెలిపారు.  రాబోయే రోజుల్లో వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, నాయకులు హరిక, కాట్రోత్ రవి, రాజు, రంజిత్, నరేష్, రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు

## ములుగు బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ హైస్కూల్లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ హై స్కూల్లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యా సంస్థల రూప శిల్పి డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి  పాల్గొని పిల్లలకు వినాయక చవితి  శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కొలగాని రజనీకాంత్  మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో రసాయనక రంగులతో రూపొందించిన వినాయక మూర్తులను  కాకుండా మట్టితో చేసిన గణేశ ప్రతిమలకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాలుష్య రహితంగా మన సంస్కృతి, సంప్రదాయా లను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సమావేశంలో  ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సుకృత మేడం,శిరీష మేడం,సురేష్ సార్, రాజు సార్,పూర్ణేందర్, రఘు సార్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అనుముల సెక్టార్ పరిధిలోపోషణ మహా ప్రోగ్రాం

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్// హాలియా





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అనుముల హాలియా సెక్టార్ పరిధిలో అనుమూలవారి గూడెం ,అనుముల తండ ,లో ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది సిడిపిఓ ఉదయశ్రీ మేడం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ మహా ప్రోగ్రాం చేయడం జరుగుతుంది ఇందులో భాగంగా గర్భిణీ 1000 రోజుల ప్రాముఖ్యత అన గా బిడ్డ కడుపులో పడినప్పటి నుండి రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు సమతుల ఆహారము తోపాటు ,ఐరన్ క్యాల్షియం, తీసుకోవాలని అలా తీసుకోవడం వలన పోషకాహార లోపాన్ని రక్తహీనత లోపాన్ని నివారించవచ్చని ప్రతినెల గర్భిణీ ఒకటిన్నర కేజీ పెరగాలని అలా పెరుగుతున్నప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు బరువు తీయించుకోవాలని గర్భిణీలో హిమోగ్లోబిన్ 12% ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి అలా తీసుకున్నప్పుడే శిశు మరణాలు జరగకుండా ఉంటాయి, ఎదిగే పిల్లల్లో పోషకాహార నివారణ కొరకు సమతుల ఆహారము పరిశుభ్రమైన నీరు పరిశుభ్రమైన వాతావరణం కలిగి ఉన్నప్పుడు బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అలాగే ప్రతి నెల పిల్లల బరువు ఎత్తు కూడా తీయించుకోవడం వలన వాళ్ల పోషణ స్థాయి ఏ విధంగా ఉంటుందని తెలుసుకోవచ్చని పిల్లల్లో కూడా ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలని పిల్లల్లో కూడా రక్త పరీక్షలు నిర్వహించి ఐరన్ లోపమున్న పిల్లలకు ఐరన్ టాబ్లెట్స్ సిరప్స్ ఇవ్వడం జరుగుతుంది అవి ఉపయోగించే లా తల్లులు శ్రద్ధ తీసుకోవాలి పిల్లలకు రోజువారి సమతుల ఆహారము అన్ని రకాల చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు కూరగాయలు పండ్లు, పిండి పదార్థాలు,మాంసకృతులు , క్రొవ్వు పదార్థాలు, ఎక్కువగా తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే పోషణస్థితి మెరుగ్గా ఉంటుందని, ఎలాంటి అనారోగ్యాల గురికాకుండా ఉంటారని, ఇలా సమతుల ఆహారం తీసుకోవడం వలన, పిల్లలు వాళ్ళ వయసుకు తగిన ఎత్తు బరువు పెరుగుతారని గర్భవతులలో పోషణలోపాన్ని నివారించుట వలన ఆరోగ్యవంతమైన బిడ్డ పుడతారని ఆరోనెల లోపు పిల్లలు తల్లిపాల ద్వారా సరిపడ పోషకాలు అందుతాయి యని ఆరో నెల నిండిన పిల్లలకు కూడా , అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాల అమృతం ఆకుకూరలు కూరగాయల గుజ్జు పండ్లు మొదలైనవి పిల్లలకు తినిపించవచ్చని అలా చేసినప్పుడు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, , అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే పూర్వ ప్రాథమిక విద్యకు 3%శీ 6ం% లోపు పిల్లల్ని పంపించాలని పోషక ఆహారంతో పాటు ఆటపాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందని చెప్పడం జరిగింది, తదుపరి ప్రతిజ్ఞ గ్రామంలో తిరిగి పరిశుభ్రత సీజనల్ వ్యాధుల గురించి చెప్పడం జరిగింది, కార్యక్రమంలో, సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్ ఎస్.కవిత భవాని హెల్పర్ కాశమ్మ గర్భిణీలు పాలిచ్చే తల్లులు , పిల్లలు మహిళలు పాల్గొనడం జరిగింది.....

# రోడ్డు ప్రమాదానికి గురైన సదాశివనగర్ సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 06.23.



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించిన బారాస సీనియర్ నాయకులు పడిగెల రాజేశ్వరరావు గాంధారి మండల పార్టీ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు సదాశివనగర్ భారస సీనియర్ నాయకులు కళాలి సాయ గౌడ్ జిల్లా బిసి నాయకులు,జిల్లా గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ పరమర్శించారు.ఇటీవల మోటార్ సైకిల్ పై వెళ్తుండగా చిన్న ప్రమాదం జరిగి చేతి విరగడంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరిన విషయం తెలుసుకొని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

# అవయవ దానం చేద్దాం పునర్జన్మను ప్రసాదిద్దాం

నేత్రదానం చేద్దాం అంధులకు చూపునిద్దాం.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



నిత్య యోగా సెంటర్ ఆధ్వర్యంలో..జమ్మికుంట పట్టణంలోని నిత్య యోగా సాధన చేస్తున్న వారితో జమ్మికుంట పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో.... కండ్లు లేని వారికి నేత్రదానం చేద్దాం చూపునిద్దాం....అవయవదానం చేద్దాం -పునర్జన్మను ఇద్దాం వైద్య విద్యకు తోడ్పడుదాం...జీతే జీతే రక్తదాన్-జాతే జాతే నేత్రదాన్..అనే నినాదాలు ఇస్తూ , కరపత్రాలు పంచుతూ ర్యాలీ కొనసాగించడం జరిగింది . యం.నరహరి మాట్లాడుతూ మనిషి బ్రతికి ఉన్నప్పుడు రక్తదానం,ఒక కిడ్నీ,కొంత భాగం కాలేయం, దానం చేయవచ్చన్నారు.మరణాంతరం నేత్రదానం వలన ఎంతోమంది అంధులకు చూపును,అవయవ దానం వలన చూడలేని బాధితులకు చూపునిద్దాం, శరీర దానం వలన వైద్య పరి శోధనకు ఉపయోగపడవచ్చని అన్నారు. అంధులను చూసి అయ్యో పాపం అనకుండా నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలన్నారు.మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించకుండా ఇంటి వద్దనే ఈ కార్నియా పొరలను సేకరిస్తారన్నారు.15 లక్షల పైగా కార్నియలు అంధులు ఉండగా ఇందులో 60 శాతం మంది 12 సంవత్సరాల లోపు బాలబాలికలు ఉండడం బాధాకరమన్నారు... చనిపోయిన తర్వాత మనకు ఎందుకు ఉపయోగపడని ఈ శరీరభాగాలు మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమానికి విచ్చేసిన యోగా వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకన్న, భాస్కర్,బాబు శెట్టి, వీరలింగం, యుగంధర్, రవీందర్, శీను, సురేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఐ సి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం..

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



ఎల్ఐసి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.జీవిత బీమా సంస్థ( ఎల్ఐసి) 68 వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్ఐసి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో తొమ్మిది పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, ద్వితీయ స్థానాన్ని శ్రీ కాకతీయ హై స్కూల్, తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎల్ఐసి జమ్మికుంట శాఖ కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ రవి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.సిఐ ని ఎల్ఐసి వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోజమ్మికుంట ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఇమాన్యుల్,అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఇంద్రసేనా రెడ్డి,డెవలప్మెంట్ ఆఫీసర్ ఎల్బుల రాజేందర్,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మద్రి అవినాష్, కె రవికుమార్,చంద్రశేఖర్, ఎల్ఐసి జమ్మికుంట శాఖ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకవిగ్రహాల పంపిణి...

యూత్అధ్యక్షుడురజని బాబు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లాఅలంపూరు పట్టణ ప్రజలకువివేకానందయూత్ఆధ్వర్యంలో ఏ.జీ. జితేందర్ గౌడ్ ఆర్థిక సహకారంతో వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టివినాయకునిపూజించాలని వివేకానంద యూత్అధ్యక్షులురజనీ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు,తదితరులుపాల్గొన్నారు.

# జమ్మికుంట బస్టాండ్ లో నాలుగు కారు టైర్ల దొంగతనం.



జమ్మికుంట బస్టాండ్ లో గల కార్గో ఆఫీస్ ముందు ఉంచిన నాలుగు కొత్త కారు టైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు కార్గో ఇంచార్జ్ బంగారి రమేష్ ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈనెల నాలుగో తేదీన హుజురాబాద్ నుండి జమ్మికుంటకు కార్గో ద్వారా నాలుగు కొత్త టైర్లు వచ్చాయని ఆ టైర్లను కార్గో కార్యాలయం ముందు ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు ఆ టైర్లను దొంగిలించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ తెలిపారు. రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వదగంటి రవి తెలిపారు.

# శాంతిభద్రతలకు సహకరించాలి ఎస్సై శ్రీశైలం యాదవ్

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి/ బొమ్మలరామారం




మండలంలో శాంతిభద్రతలకు ప్రజలందరూ సహకరించాలని ఎస్సై శ్రీశైలం యాదవ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉన్నవారు, లేనివారు అని తేడా లేకుండా ప్రజలందరికీ సమన్యాయం చేస్తానని తెలియజేశారు. మండల వ్యాప్తంగా క్రైమ్ రేట్ తగ్గించి నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయకుడి మండపాలు పోలీసు వారికి నిర్దేశించిన స్థలాల్లోనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు అలాగే నిమజ్జనం సమయంలో డిజె సౌండ్స్ కి అనుమతి లేదని ఎవరు డీజే లను పెట్టుకోవదని చెప్పారు.

# కాసిందేవీపేట రైస్ మిల్ నుండి, అంకన్నగూడెం వరకు రోడ్డు మొత్తం గుంతల మయం.. పట్టించుకోని అధికారులు.

ములుగు జిల్లా సిపిఎం నాయకులు గుండెబోయిన రవి గౌడ్, గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు.



ములుగు సెప్టెంబర్ 6: ములుగు మండలం లోని, కాసిందేవీపేట గ్రామం రైస్ మిల్ నుండి, అంకన్నగూడెం వరకు ఉన్న మెయిన్ రోడ్ మొత్తం గుంతలు (పొక్కలు )పడి ప్రయాణికులు, వాహన దారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ,గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలు పడ్డ రోడ్డును పరిశీలించి ఈ సందర్భంగా రవిగౌడ్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు వివిధ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యారావాల్సిన 108 వాహనాలు సకాలంలో రాలేక పోతున్నాయని ,అలాగే టూ వీలర్ వాహన దారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. అంకన్నగూడెం బస్సు సర్వీసులు కూడ రోజు రిపేర్ అవుతూ, అప్పుడప్పుడు బస్సుల ట్రిప్పులు బందు అవుతున్నాయని అన్నారు. దింతో పంచోత్కులపల్లి, కొత్తూరు. రాయిని గూడెం. పెగడపల్లి. సర్వాపూర్. అంకన్నగూడెం గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, ప్యాచ్ వర్కులకు నిధులు కేటాయించి, రోడ్డు పనులు చేసి ప్రజలను కాపాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో తవిటి నారాయణ, తిరుపతి, బిక్షపతి,గొంది కాంత,జనగాం కుమారస్వామి,జాడి మల్లయ్య,జాడి శ్రీనివాస్, మంకిడి సమ్మయ్య, చుట్టు పక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారస్తుల ప్రత్యేక వస్తువులను తొలగించిన మున్సిపల్ కమిషనర్



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి //షేక్ షాకీర్// హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ లోప్రజల సౌకర్యార్థం స్కూలుకు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం మరియు వాహనదారుల సౌకర్యం కొరకు అంగడి బజార్లో ఉన్న వ్యాపారస్తులు రోడ్డుపై పెట్టుకున్న వస్తువులను తీయించడం జరిగింది. అంగడి బజార్ రోడ్డును మొత్తం క్లీన్ చేయించడం జరిగింది

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఓదెల డిప్యూటీ తహశీల్దార్ అనీల్ కుమార్ అవయవ శరీర దానంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సదాశయ ఫౌండేషన్ లో భాగం జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి. శుక్రవారం ఓదెల శ్రీ.ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉచిత మట్టి వినాయకులు పంపిణీ చేసిన విధంగా, ఈసంవత్సరం కూడా వినాయక చవితి సందర్భంగా ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినాము. దీనికి ముఖ్య అతిథిగా ఓదెల మండలం డిప్యూటీ తహశీల్దార్ అనీల్ కుమార్ హాజరై,సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శరీర అవయవ నేత్రదానంతో పాటు ఇతర సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఇందులో భాగంగా మట్టి వినాయకులు ముద్దు/పిఒపి వినాయకులు వద్దు అనే నినాదంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి మాట్లాడుతూ,, ఓదెల మండలం ప్రజలు నేత్ర అవయవ శరీర దానాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సహకరించాలని కోరారు. మండపాలలో మట్టి వినాయకులను పూజిస్తూ, ప్లాస్టిక్ గ్లాసులు,బాటిల్స్, కవర్లు ప్లాస్టిక్ కోటెడ్ విస్తర్లు నివారిస్తే పర్యావరణాన్ని,మన ఆరోగ్యాలను సంరక్షణ చేసుకోవచ్చని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లం సతీష్ క్యాతం మల్లేశం మేరుగు సదానందం,సింగని నర్సింహులు,రమేష్,మల్లేశం పాల్గొన్నారు

## హర్షం వ్యక్తం చేస్తున్న గౌడ సంఘం నాయకుడు



తెలంగాణ స్టేట్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితమైన బొమ్మ మహేష్ గౌడ్ గారికి బచ్చన్నపేట మండల గౌడ సంఘం తరపున బొమ్మెన సందీప్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్షం వ్యక్తం చేశారు.

# బచ్చన్నపేటలో సంబరాలు



### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

తెలంగాణా పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తూ బచన్నపేట లో సంబరాలు జరుపుకున్నారు. జనగామ డిసిసి అద్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచన్నపేట చౌరస్తాలో మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నియమింపబడ్డ మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ వారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా పార్టీ పటిష్ఠతకు రాబోయే అన్ని రకాల ఎన్నికలకు సంబంధించి నాయకత్వం వహించి ముందుకు తీసుకుపోతారని అన్నారు. పార్టీ బలహీన వర్గాలకు సంబంధించి సముచిత స్థానం ఇవ్వడంలో తగిన ప్రాధాన్యత ఇస్తారని ఆశీస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ ,సీనియర్ నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి, అల్వాల ఎల్లయ్య, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్, చిన్నరామచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎద్దు హరీష్, గుర్రపు బాలరాజు,బొమ్మ రాజయ్య, గంధ మల్ల క్రిష్టయ్య, దేవరకొండ రమేష్, హరికృష్ణ, వేముల భద్రయ్య, సందెల రాములు కొత్తపల్లి రాజమౌళి, అవధూత శ్రీనివాస్ ,గడ్డమీద రామాంజనేయులు, సుభాష్, గంగరబోయినఐలయ్య, నీల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో బచ్చన్నపేటలో సంబరాలు



### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

తెలంగాణా పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తూ బచన్నపేట లో పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జనగామ డిసిసి అద్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచన్నపేట చౌరస్తాలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నియమింపబడ్డ మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ

వారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా పార్టీ పటిష్ఠతకు రాబోయే అన్ని రకాల ఎన్నికలకు సంబంధించి నాయకత్వం వహించి ముందుకు తీసుకుపోతారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, గాలి కృష్ణ ,చెరుకూరి శ్రీనివాస్, జంగిటి నరేష్, మోహన్ రెడ్డి, బుచ్చిబాబు, రాజమౌళి, మల్లేశం, యువ నాయకులు కంతం కరుణాకర్ ,పోచంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు

### కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్



### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు . పార్టీలో ఎన్నో బాధ్యతాయుతమైన పనులు చేస్తూ ముందుకు సాగుతున్న మహేష్ కుమార్ గౌడని కాంగ్రెస్ పార్టీ గుర్తించి నిత్యతతో పనిచేసే ఎవరికైనా న్యాయం జరుగుతుంది నిరూపించిందని అన్నారు. గొప్ప నాయకుడిగా ఉండడానికి తెలియజేస్తూ జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అధ్యక్షతనలో కాంగ్రెస్ పార్టీ మరియు పిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రానున్న స్థానిక ఎన్నికల్లో జనగామ జిల్లాలో విజయకేతనం ఎగురవేస్తామని దిమా వ్యక్తం చేశారు.